★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

RNI APTEL /2006/17980 Postal Regd.No. VSP-142/2012-2014

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

**CHRISTAVANAADU**

Telugu Fortnightly, REGD. NEWS PAPER

POST BOX NO.2, OLD DAIRYFORM POST. ADRASHNAGAR, VISAKHAPATNAM -530 040, ANDHRA PRADESH, INDIA. 9490266640, 9346960601.

christavanaadu1@yahoo.co.in, christavanaadu@gmail.com & y_kanakaraju1@yahoo.co.in

Published from VISAKHAPATNAM సంపుటి : 7 సంచిక : 14 ఎడిటర్ : **వై.కనకరాజు** 2013 ఏప్రిల్ 16-30 పేజీలు : 8 ₹ : 5

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును

★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు

పరమాత్మను ఒకటి అడిగితే ఒకటే వస్తుంది. అడక్కపోతే అన్నీ వస్తాయి

**- డా. టి.కె.వి. రాఘవన్**

ప్రముఖ హైందవ పండితులు





మన బట్టలు ఉతికి శుభ్రపరిచే చాకలి ఊళ్లో ఉన్నాడు గాని మన బ్రతుకులను ఉతికే చాకలి లేడు. యేసుక్రీస్తు పరమ చాకలి.


**- అపో. అద్దంకి రంజిత్ ఓఫీర్**

ఓఫీర్ మినిస్ట్రీస్, హైద్రాబాద్

పాపానికి పెరుగుదల ఎంతగొప్పగా ఉంటుందో పునాదులు అంత బలహీనంగా ఉంటాయి

**- కళ్యాణ్‌రామ్,** కత్తి సినిమాలో






ప్రపంచ చరిత్రలో ప్రభువైన యేసు క్రీస్తును సంపూర్ణంగా తెలియజేయు గ్రంథమే బైబిలు. అందున్నదాన్నిబట్టి జీవానికి అధిపతి యేసుక్రీస్తేయని మనం సులువుగా గ్రహించగలం. జీవమనగా... జీవింపజేసేదని అనగా సమస్త సృష్టిని నడిపించేదని బైబిలు స్పష్టీకరిస్తుంది. జీవంలేని ఏ ప్రాణి అయినా మృత్యువుకు లోనైనట్లేనని మనకు తెలును. లోకంలో పేరెన్నికగన్న వారి చరిత్రను అధ్యయనం చేసినా లేక పరిశీలించినా ఒక్క వ్యక్తి తప్ప, ఎవ్వరూ మృత్యువుకులోనైన తర్వాత జీవించినట్లు (బ్రతికినట్లు) కనబడదు. అలా మరణాన్ని జయించి లేచిన వారిగా, మృత్యువు తరువాత బ్రతికి అనేకులకు అగుపడినట్లు మన ప్రభువైన యేసుక్రీస్తు మాత్రమే కన్పడతారు. అందును బట్టి దేవునికి స్తోత్రములు. బైబిలు యేసును గూర్చి సాక్ష్యమిచ్చినట్లు మరే గ్రంథము

*2లో...*

NORTH EAST WEST SOUTH

## హైకోర్టు ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు



ఇళ్ల స్థలాల కోసం హైకోర్టు ఉద్యోగులు ఏడేళ్లుగా చేసిన న్యాయ పోరాటం ఫలించింది. ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో ఇటీవల హైకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పుతో వారికి ఎట్టకేలకు స్థలాలు దక్కాయి. గచ్చిబౌలిలో కేటాయించిన స్థలాలకు సంబంధించి హైకోర్టు ధర్మాసనం నియమించిన ముగ్గురు సీనియర్ న్యాయవాదుల సమక్షంలో లాటరీ తీసారు. లాటరీలో పేర్లు వచ్చిన వారిలో 36 మందికి తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ అలాట్‌మెంట్ లెటర్లను అందజేసారు.

'క్రైస్తవనాడు' చదువరులకు!

పత్రికలకు చెక్కుచెదరని ఆదరణ (2)

సఫలులా? నిష్ఫలులా? (4)

లోకంపోకడ.!

శనిగ్రహ వలయాల్లో వానజల్లులు (5)

దేవునికి 'తగిన' విలువివ్వాలి!

భూకంపాన్ని ముందే పసిగట్టే చీమలు (7)

## మే 1,2,3 తేదీలలో విశాఖపట్టణంలో

# కల్వరి మహోత్సవములు

***విశాఖపట్నం :*** స్థానిక ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్‌లో మే 1,2,3 తేదీలలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన దైవజనులు, టీవీ మరియు అంతర్జాతీయ సందేశకులు **డా॥ సతీష్ కుమార్‌గారి** ఆధ్వర్యములో **'కల్వరి మహోత్సవములు'** జరుగబోతున్నాయి. అతి తక్కువ సమయంలో అనగా కేవలం 52 రోజుల్లో అతిపెద్ద మందిరాన్ని నిర్మించి, 60,000 మందికి పైగా సంఘ సభ్యుల్ని కలిగియున్న **డా॥ సతీష్ కుమార్‌గారు** మే నెల మొదటివారంలో మన విశాఖపట్నంలో **'కల్వరి మహోత్సవములు'** ద్వారా వేలాది మందికి రక్షణ సువార్తను ప్రకటించుటకు, సంఘాలను ఉజ్జీవింప జేయుటకు రాబోతున్నారు.


ఈ గొప్ప దైవజనుని రాక కొరకు విశాఖపట్టణ వాసులైన క్రైస్తవ సహోదర సహోదరీలు ఎంతో కాలముగా ఎదురు చూస్తున్నారు. వారు వస్తున్న సంగతి తెలిసిన ప్రజలు ఎంతో ఉత్సాహంతో నిండియున్నారు. కేవలం శరీర సంబంధమైన స్వస్థతలకే ఎక్కువశాతం ప్రాధాన్యతనిచ్చే నేటి దినాల్లో దేవుని వాక్యానికే ప్రాముఖ్యతనిస్తూ దైవజనులు **డా॥ పి. సతీష్ కుమార్‌గారు** ఇప్పటి వరకు అనేక ప్రాంతాల్లో జరిగిన కల్వరి మహోత్సవములలో అందించిన దైవ సందేశాల ద్వారా వేలాదిమంది తమ జీవితాల్ని ప్రభువుకు సమర్పించుకున్నారు. విశాఖపట్నంలో జరుగనైయున్న 3 రోజుల **'కల్వరి మహోత్సవములు'** సా॥ 6:00 గం॥లకు ప్రారంభమగునని, ఇందులో కల్వరి క్వయర్




వారిచే అద్భుతమైన స్తుతి ఆరాధన, అనేకుల జీవితాల్ని ప్రభావితం చేసే అర్థవంతమైన చక్కని స్కిట్స్‌తో పాటు హృదయాల్ని కదిలించే అద్భుతమైన వర్తమానములు వుంటాయని, 2వ రోజు ఉ॥ 10:00 గం॥లకు **'సేవకుల ప్రత్యేక సదస్సు'**, 3వ రోజు ఉ॥ 10:00 గం॥లకు **'యవ్వనస్థులు'** మరియు **'స్త్రీల ప్రత్యేక కూడిక'**లు జరుగనున్నాయని **'కల్వరి మహోత్సవముల'** నిర్వాహకులు తెలియజేసారు.

Advt.

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




*(మొదటిపేజీ తరువాయి...)*

మరెవ్వరిని గూర్చి సాక్ష్యమివ్వక పోవుట ఒకింత ఆశ్చర్యమే. బైబిలు కంటే ముందు... మరణాన్ని జయించిలేచినట్లు ఒక వ్యక్తిని గూర్చి వ్రాసినట్లు మనకు ఎందులోను కానరాదు. అలా వ్రాయాలన్న గొప్ప ఆశ్చర్యకరమైన ఆలోచన ఎవ్వరికి కలుగకపోవుట ఆలోచించవలసిందే! ఎందుకంటే మానవులందరును మరణిస్తారని అందరికి తెలుసు, మరిక లేవరని తెలుసు. కాబట్టి ఒక మనిషి మరణాన్ని జయించి లేస్తాడని లేక లేచాడని ఎవరూ వ్రాయుటకు ధైర్యం చేయలేకపోయారని నమ్మొచ్చు. మానవజ్ఞానం చూసినదాన్ని లేక పరిశోధనలో నిజమని నిరూపించబడిన వాటిని గూర్చి మాత్రమే వ్రాయగలదు.

మరణాన్ని జయించి లేచుటనునది మానవ ఊహల్లోకి కూడా వచ్చుటకు అవకాశం వుండదని సాధారణంగా చెప్పవచ్చును. ఎందుకంటే మనిషి బ్రతికి ఉన్నప్పుడు, చావుకి లోనవుతున్నప్పుడు వైద్యంతోగాని, మరేవిధంగానైనను జీవించుటకే ప్రయత్నిస్తాడు. చనిపోయిన తరువాత మిగతా కార్యక్రమాలు ముగించుట కొరకే మిగిలిన వారు ఆలోచిస్తారు, ముగిస్తారు. చనిపోయినవారు మరలా బ్రతికి లేస్తారని జీవిస్తారని నిరీక్షించరు. లోకంలో అనాదిగా ఇలాగే జరుగుతుంది. సుమారు 2000 సం॥ క్రితం మానవుల ఊహకు కూడా అందని, ఆలోచించని సంగతి జరిగి బైబిల్లో వ్రాయబడింది. అదే మన ప్రభువైన యేసుక్రీస్తు మరణించి, సమాధి చేయబడి, మూడవ దినమున లేపబడి (దేవునిచే) ఎందరికో కనబడిన ఆశ్చర్యకర సంఘటన. ఇది చరిత్రలో ఆశ్చర్యకరమైన అతి గొప్ప సంఘటనని ఆనాటి చరిత్రకారులు వ్రాసినదాన్ని బట్టి తెలుస్తుందని నేటి పరిశోధకులు, బైబిలు పండితుల అభిప్రాయం. ఈ విషయంపై వచ్చిన తర్జనభర్జనలు ఎన్నని చెప్పగలం.

ఇదొక వివాదాస్పదంగా మారి ఈనాటి లోకజ్ఞానులనుకునే వారి మధ్య అనేక చర్చలకు దారి తీస్తుందని అప్పుడప్పుడు మనం వింటుంటాం. కాని ఈ విషయం క్రీస్తును సమాధి చేయు దినాల్లోనే వివాదానికి దారి తీసిందని బైబిలే స్వసాక్ష్యమిచ్చుకుంది. యేసుక్రీస్తు మరణాన్ని జయించి తిరిగి లేచారని అటువంటి వివాదాలకు ఆనాడే బైబిలు జవాబు చెప్పింది. చరిత్రలో ఆధారాలు సంపూర్ణంగా కలిగిన గ్రంథమే బైబిలని మనలో తెలియని దెవ్వరికి? మరణాన్ని జయించి తిరిగి లేచుటవల్ల యేసుక్రీస్తుని మనం "జీవాధిపతి" అంటున్నాం. ఆయన శరీరధారిగా ఉన్నరోజుల్లోనే పలికిన మాటగా బైబిలునందు వ్రాయబడియున్న లేఖనం ఒకసారి చూద్దాం.

**★ నేను దాని మరల తీసికొనునట్లు నా ప్రాణమును పెట్టుచున్నాను. ఇందువలననే నా తండ్రి (దేవుని) నన్ను ప్రేమించుచున్నాడు.**

పై వాక్యము ప్రభువైన యేసుక్రీస్తునందు నెరవేరినట్లు మనకు తెలుసు. ఆ విధంగా ప్రాణం, తద్వారా జీవంపై తనకున్న పూర్తి అధికారాన్ని లోకానికి కనబర్చిన యేసుక్రీస్తును జీవాధిపతిగా అనేకులకు ప్రకటించుట క్రైస్తవులకున్న ఒకేఒక పని. ఆ పనిని తమ బ్రతుకు కాలంలో నెరవేర్చని వారెవ్వరైనా సరే క్రైస్తవులనబడరని గుర్తెరగాలి. యేసుక్రీస్తు తన ప్రాణమే గాక లాజరు అను తన స్నేహితుని, ఇతరులను కూడా మరణం నుండి లేపినట్లు బైబిలునందు చూస్తాం. అవి అయనే "జీవాధిపతి" అనుటకు రుజువులు.

**★ యేసుక్రీస్తు లాజరును సమాధిలోనుండి పిలిచి మృతులలోనుండి అతని లేపినప్పుడు ఆయనతో కూడా ఉండిన జనులు సాక్ష్యమిచ్చిరి.**

ప్రజల సాక్ష్యం కలిగిన అద్భుతవ్యక్తే మన ప్రభువైన యేసుక్రీస్తు. తన మరణాన్ని తాను జయించి లేవలేనటువంటి వారు జీవాధిపతులెట్లవగలరు? ఆలోచించాలి! యేసుక్రీస్తే జీవాధిపతియని బైబిల్లో మరెన్నో లేఖనాలు సాక్ష్యమిస్తుండగా ఆయనను జీవాధిపతని ప్రకటించుటకు మనకివ్వబడిన బ్రతుకుకాలాన్ని సద్వినియోగం చేసుకుందాం! ప్రభువు అప్పగించిన పని ముగిద్దాం. ఆపై ప్రభువిచ్చు జీతాన్ని పొందుదాం. అందుకు అక్షర రూపంగా ఆనాటి దినాల్లో అపోస్తలుల ప్రకటన సారాంశం కూడా మనల్ని బలపరుస్తూ యుగాంతం వరకు నడిపిస్తూ బైబిల్లో కన్పిస్తుంది. అదేమిటో చూడండి....

**★ మీరు (యేసుని ఒప్పనివారు) "జీవాధిపతి"ని చంపితిరిగాని దేవుడు ఆయనను మృతులలో నుండి లేపెను అందుకు మేము సాక్షులము**

ఆనాటి యేసు శిష్యులైన అపోస్తలులు పలికిన పై మాటను చదివారుగా! లేఖనాలయందు ప్రభువైన యేసుక్రీస్తుని గూర్చి సంపూర్ణంగా వ్రాయబడి ఉందని మనకు తెలుసు. మనలో అనేకులు లేఖనాలను ఎంతవరకు చదువుచున్నారు? చదివితే సరిపోతుందా? ఎట్టి పరిస్థితులలోను చాలదు సుమా! దేవుని మనస్సుంది బైబిల్లో, అది తెలియాలంటే ఆయన మనసెరిగి మనం బైబిలు చదవాలి. అపుడే మనం "గ్రహించగలం". లేఖనాలను మనిష్ట ప్రకారం అర్థం చేసుకోరాదు.

ప్రతి అక్షరం జాగ్రత్తగా గమనించి చదివి గ్రహించాలి. లేకపోతే అర్థాలే మారిపోతాయని గుర్తెరిగి బహు జాగ్రత్తగా లేఖనాలను పరిశోధించాలి.

దేవుని మనస్సును దేవుని ఉద్దేశాలతోనే సరిపోల్చాలి. మన ఉద్దేశాలను జొప్పించి కథలు చెప్పి బోధించు వారెవరైనా ఏదో ఒకనాడు భంగపడవలసిందే.


# 'క్రైస్తవనాడు' చదువరులకు...!

రాష్ట్ర చరిత్రలో క్రైస్తవ పేపర్లలో 'క్రైస్తవనాడు'ది ఓ ప్రత్యేకశైలి అన్నది 'క్రైస్తవనాడు'కు పాఠకులిచ్చే కితాబు. అందుకు 'దేవునికి స్తోత్రము'. అందుక్కారణం... క్రైస్తవ పేపర్లలో ఇంకొరికి అసాధ్యమనిపించే రీతిన ఎడిటర్ మరియు వారి కుటుంబీకులు ప్రతి పక్షం వెల్లడించే ఆశ్చర్యకర దైవోద్దేశాలేనన్నది పాఠకుల నమ్మకం. లోకంలో ఉన్నా పరలోకాన్ని ఆపేక్షించుటే క్రైస్తవ నిరీక్షణ అంటుంది బైబిలు. అందుకు భిన్నంగా ఎందరో బ్రతుకుతూ తామేదో గొప్పవారమన్నట్లు తమ పేర్లకు ముందర రకరకాల అతిశయమగుపర్చే బిరుదులు తగిలించుకుంటున్నారు. తద్వారా ఇతరులకు లేనిపోని దర్పాన్ని చూపెడుతున్నారు. అదంతా ఎందుకూ కొరగానిది. క్రైస్తవులకది తగదు సుమా! ఈ లోకాన ఉన్నంత వరకు మనలో, మన కుటుంబంలో దేవుడిచ్చిన సమాధానాన్ని ఇతరులనేకులకు కన్పర్చాలి. అందుకే దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తు సహవాసానికి మనల్ని పిలిచింది. అది మరచి లోకాశల్లో పడి'పోతూ' పనికి మాలిన ఆధిక్యతలకై వెంపర్లాడే 'ప్రతీవారూ' ఒక నాడు సమాజంలో తమ సాక్ష్యాన్ని పోగొట్టుకోక తప్పదు. ఇదివరకే ఎందరిలోనే కన్పడింది. మరెందర్లోనో కన్పడుతూనే ఉంది. అట్టివారిలో మార్పు రావాలంటే... బైబిల్లో గల దేవుని మనసు ఎరగాలి. అందుకు లేఖనాలను చదివి గ్రహించాలి. వాటిని తమ బ్రతుకుల్లో చూపాలి. లేకుంటే ఈ లోకంలో చెడి'పోయి' మరణాంతరం నరకంలో పడి'పోక' తప్పదు. అలా ఎవ్వరూ కాకూడదనే నా ఆశ. 'క్రైస్తవనాడు' చదువరుల ఆశ కూడా ఇందుకు భిన్నంగా ఉంటుందనుకోవట్లేదు. కాబట్టి చదువరులకో మనవి. మనమంతా అట్టివారిని లేఖనాలద్వారా హెచ్చరిస్తూ సరిచేయుటలో సహకరిస్తూ అందుకు మరింత ఆసక్తి కన్పరుస్తారని భావిస్తూ... – ప్రేమతో బ్రదర్ వై. కనకరాజు.

దేవుడు మనల్ని భంగపడుటకు పిలువలేదని గ్రహించుకుందాం! జీవాధిపతియైన యేసుక్రీస్తును లేఖనానుసారంగా మాత్రమే బోధించుటకు ఇష్టపడదాం. మనమాలాగున బ్రతికితే మన బ్రతుకులు దేవునిలో బహుగా ఫలించుట తథ్యం. తద్వారా దేవుని మహిమను మన బ్రతుకుల్లోనూ కుటుంబాల్లోనూ అనేకులకు కనబర్చగలం. అందువల్ల మాత్రమే క్రీస్తుకు సాక్షులంగా లోకస్తుల దృష్టిలో కన్పడతామన్నది నిజం. ఆమేన్!!

***గమనిక*** : 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచి సర్వ లోకులకు తండ్రియైన దేవుని, మన ప్రభువైన యేసుక్రీస్తుని అనేక నామాలతో వర్ణిస్తుంది. అందు ఉపమానాలుగా దేవుని సృష్టిలోగల వాటినే తీసుకుంటుంది. ఇతర మత గ్రంథాల జోలికిగాని అలాగే ఇతరుల విశ్వాసాల జోలికిగాని వెళ్లదు. ఇది ఎరుగుక అనేకులు ఇతరుల విశ్వాసాలకు సంబంధించినవాటితో సరిపోల్చుతూ యేసుక్రీస్తుని గొప్పజేయజూస్తున్నారు. అందువల్ల అనేకచోట్ల వివాదాలు రేగుట మనకు తెలిసిందే. అలా బోధించమని బైబిల్లో ఎక్కడా వ్రాయబడలేదు. అందుక్కారణం ప్రభువు అలా చెప్పలేదుగాబట్టి. ప్రభువు 'సువార్త' ప్రకటించేపని అప్పగించారు. 'సువార్త'ంటే ఏంటో బైబిల్లో వ్రాయబడింది. అది ఎరుగకే అట్టివారు తమ ఇష్టానుసారంగా, తమకిష్టమైనట్లు బోధిస్తూ వివాదాస్పదులౌతున్నారు. క్రైస్తవులకది తగదు సుమా!

# పత్రికలకు చెక్కుచెదరని ఆదరణ



**టీ**వీ చానళ్లు, వెబ్‌సైట్లు కుప్పలుతెప్పలుగా పుట్టుకొస్తున్నా.. ఇప్పటికీ వార్తాపత్రికలకు ఆదరణ ఉందని, అది ఇంకా చాలా సంవత్సరాల పాటు కొనసాగుతుందని ప్రసారభారతి సీఈవో జవహార్ సర్కార్ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా టీవీ చానళ్లకు, డిజిటల్ మీడియాకు డిమాండ్ పెరుగుతోందని, భారత్‌లో కూడా అలాగే ఉందని.. అయినా ప్రింట్ మీడియా మాత్రం మరికొన్నేళ్ల పాటు తన ఉనికిని చాటుకుంటూనే ఉంటుందని చెప్పారు. ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అన్ని దేశాల్లో పత్రికల సర్క్యులేషన్ పడిపోతుంటే, భారత్‌లో మాత్రం పెరుగుతున్న అక్షరాస్యత కారణంగా సర్క్యులేషన్ పెరుగుతోందని సర్కార్ తెలిపారు. 2012లో పత్రికలలో ప్రకటనల ఆదాయం రూ. 15వేల కోట్లు ఉండగా అది 2017 నాటికి రూ. 25 వేల కోట్లు అవుతుందని, చందాల ద్వారా వచ్చే ఆదాయం కూడా రూ. 7500 కోట్ల నుంచి 9300 కోట్లకు పెరుగుతుందన్నారు.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
సంపుటి : 7 సంచిక : 14 2013 ఏప్రిల్ 16-31

# వెతకాల్సింది దేవున్నే



**దే**వున్నెరిగామని, నిజదేవుని సేవకులం మేమేనని గొప్పగా చెప్పుకొను వారెందరో మనకు కన్పడుతుంటారు. దేవుని పేరున అనేక విధాల ధన సంపాదనలో ఫలించి కూర్చుకొని 'పోయే' వారెందర్నో కూడా చూస్తునే ఉన్నాం. దేవుని పేరున సమకూరిందేదైనా అది దేవుడిచ్చిన 'దానం' అని గుర్తించాలి. దేవుడు యజమానియైతే ఆయన ఇచ్చువాటితో ఆయనకొరకు పనిచెయ్యాలి. వాటితో తమకిష్టమైనవి, అంతకు ముందు తమ బ్రతుకుల్లో పొందలేమనుకున్నవైన ఆస్తులు, వస్తువాహనాదులు కొనుక్కొని విలాసాలు వెలగబెట్టుట ఎంత వరకు న్యాయం? ఆలోచించాలి! అలాంటి వారిని వాక్యమెరిగినవారు, సేవాతత్పరులు ఏమంటున్నారంటే.... ఇస్కరియోతుయూదాలతో సమానులట! వీరు దేవునితోనే సహవాసం చేసి ఆయనతో చెలికాడా అని పిలిపించుకొన్న ఇస్కరియోతుయూదా లాంటివారేనట!! సేవలో అట్టి వారెప్పుడూ ఉంటూనే ఉంటారని కూడ చెప్తుంటారు. ప్రియసేవకులూ, విశ్వాసులూ మీరట్టి వార్త్రె ఉండకూడదనే నా ఆశ. ఎవరైనా దేవుని వెతక్కుండా ఆస్తులు వెతుకుతూ సంపాదించుకొంటూ 'పోతే'! అట్టివారు దేవుని దృష్టిలో 'అవివేకులే' నంటుంది వాక్యం. వివేకులు ఏమీలేని తమను ఇంతగొప్పగా లోకానికి చూపిన దేవుని శక్తిని మా జీవితాంతం వరకు పొందుతూ, ఆ శక్తితోనే అనేకులను దేవుని మార్గానికి నడపాలి అని భావిస్తారు. అందుకై వారికి దేవుడేమిచ్చినా వాటిని ఆస్తులుగా మార్చుకొంటూ 'పోక' దేవునికోసం, ఆయన చేయమన్న పరిచర్యలకోసం ఖర్చుపెడ్తారు. అట్టివారు నిరంతరం వెదికేది దేవుని సన్నిధే సుమా! అదే వారికాశీర్వాదం. ఈ కోవకు చెందిన వారు ప్రతి తరంలోను ఉంటూనే ఉంటారు. కాబట్టే దేవుని ప్రణాళిక భూమిపై నెరవేరుతూనే ఉంటుంది. ఆ ప్రణాళికను అమలు చేయుటకు మనల్ని ఎంచుకొన్న దేవునికి కృతజ్ఞులమై ఉండాలి. నమ్మకస్తులంగా బ్రతకాలి. మన బ్రతుకుకాలమంతా దేవున్ని ఆయన వాక్యము ద్వారా వెతకాలి. తద్వారా అనేకులకు మనము ఆశీర్వాదకారకులమవ్వాలి. మనమట్టి వివేకం కలిగి దేవున్ని లేఖనాల్లో వెతుకుతుంటే.... ఆయన మనల్ని వెతుకుతుంటారని అదే లేఖనం చెప్పుట ఆశ్చర్యంగా లేదూ?! ఆయన దృష్టి మనపై ఆ విధంగా పడితే మన బ్రతుకు లెంత ధన్యమౌతాయో కదా! ఆలోచించండి.

**★ యెహోవా క్రియలు గొప్పవి. 'వాటియందు' 'ఇష్టము' గలవారందరు 'వాటిని' విచారించుదురు.**

*ప్రియులారా మీకేమి ఇష్టంగా ఉన్నాయో ఓ సారి మీకై మీరే పరీక్షించుకోండి! అంతకుముందే దేవుని 'క్రియలంటే ఎంటో' లేఖనాల ప్రకారం మాత్రమే ఎరగండి! అందుకు నిరంతరం బైబిలును ధ్యానించండి.*

( ....ఇది మునుపటిదే ! పాఠకుల కోరికపై మరలా రిపీటైంది!!)

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు . అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

CHRISTAVANAADU ON LINE A/C
Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, 1396 - Adarsh Nagar Branch,
Visakha-530 040. IFSC Code : ANDB0001396

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట



బ్రదర్ వై.ఎల్. రవిరాజు
ఎడిటర్ పెద్ద కుమారుడు

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతంతా దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమేనని తెలియజెప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.

## ★ తాను సృష్టించినవాటిలో మనము ప్రథమఫలముగా ఉండునట్లు సత్యవాక్యము (యేసుక్రీస్తు) వలన మనలను తన సంకల్ప ప్రకారము కనెను

**ప్ర**కృతిలో ఉన్న సమస్త జీవకోటి పుట్టుక ఒకవంతైతే నరుని పుట్టుక మరో వంతు. సమస్త జీవులను భూమి పుట్టించినట్లు బైబిలు సాక్ష్యమిస్తుంది.

**★ దేవుడు-వాటి వాటి జాతి ప్రకారము జీవముగలవాటిని, అనగా వాటి వాటి జాతి ప్రకారము పశువులను పురుగులను అడవి జంతువులను భూమి పుట్టించుగాకని పలికెను; ఆప్రకారమాయెను.**

దేవుని మాటలు ఎంతో ఉన్నతమైనవి, నిగూఢమైన సత్యాలు. బైబిలును చదివి గ్రహించగలిగితే ఇటువంటివి అనేకములు మనకు దేవుడు బయలుపరుస్తారు. సమస్త జీవకోటి భూమి నుంచే పుట్టించారని ఎంత స్పష్టంగా తెలియజేస్తున్నారో చూసారా! మనుష్యులు చెప్పిన మాటల్లో అస్పష్టత కన్పిస్తుందేమో గాని దేవుని మాటల్లో(బైబిల్లో) అస్పష్టత అన్నదే కానరాదు. బైబిల్లో చెప్పిన ప్రతిమాట కూడా గ్రహించగల్గితే అది మన అభివృద్ధికి దోహదపడుతుంది. అది గ్రహించకపోతే తప్పుడు మార్గంలో పడిపోతుంటాం. ఇప్పుడు అనేకుల్లో జరుగుతున్నదిదే! దేవుని ఉద్దేశ్యాన్ని గ్రహించక ఎవరికి ఇష్టమొచ్చినట్లు వారు బోధించి ఎదుటివారి ప్రశ్నలకు జవాబులివ్వలేక సతమతమై పోతుంటారు. అందువల్ల మాత్రమే మన దేవుని నామము అన్యజనుల మధ్యన దూషించబడుతుందన్న ప్రభువు మాట నెరవేరుతుందని గ్రహించాలి. మన వలన దేవునికి మహిమ రావాలే గాని దూషణ రాకూడదు. శాస్త్రవేత్తలు ఈ మధ్య 'నేలనుండే మనుగడ' అనే విషయాన్ని గ్రహించారు. చాలా పత్రికల్లో ప్రచురించబడ్డాయి కూడా. వారు కనుగొన్నది క్రీస్తుశకంలో. అనగా క్రీస్తు భూమిపై జన్మించిన 2 వేల సంవత్సరాల తర్వాత. గాని మనకైతే బైబిలును బట్టి క్రీస్తుకు పూర్వమే మోషే ద్వారా దేవుడు వ్రాయించిన ఆదికాండంలో చెప్పబడింది. మనం అనేక సార్లు ఈ వాక్యాన్ని చదివే ఉంటాం. చాలా మంది గ్రహించకపోవచ్చు. దేవుడు స్పష్టంగా 'భూమి పుట్టించుగాకని' వ్రాయించారు. దేవుడంత స్పష్టంగా వ్రాయించినా గ్రహించలేనివారి వల్లే విభేదాలు తలెత్తుతాయి. దేవుడు వ్రాయించిన దానికి అనేక కథలు అల్లుకుంటూ వారిష్టమొచ్చినట్లు కొందరు ప్రకటిస్తుంటారు. దేవుడు భూమినుండి సమస్త జీవకోటిని పుట్టించినట్లుగానే దేవుడు మానవున్ని చెయ్యవచ్చుకదాని ఆలోచిస్తే..... నేలమట్టితో నరున్ని నిర్మించి ఆయన జీవవాయువుని ఊదగా అని వ్రాయబడింది. అంటే మన శరీరం వచ్చింది భూమినుంచే గాని ఆత్మ వచ్చింది దేవుని నుండి. ఇక్కడ ఒకసారి ఆలోచిస్తే..... దేవుడు ఆత్మలకు తండ్రి. భూమిమీద ఉన్న ప్రతి జీవికి ఆత్మ అనేది ఉన్నదని దేవుడు లేఖనాల్లో బయలుపరుస్తూనే ఉన్నారు.

**★ జీవాత్మగల సమస్త శరీరులలో రెండేసి రెండేసి ఓడలోనున్న నోవాహు నొద్ద ప్రవేశించెను.**

జీవం ప్రతి జీవికి ఉంది. మరి మనకున్న ప్రత్యేకతేంటి? దీనిక్కూడా బైబిలే సమాధానమిస్తుంది. ఎందుకంటే దేవుడు సమాధానానికి కర్త. మనం జీవాత్మ కలిగియున్న వారము. అది చెప్పిన దేవుడు నమ్మదగినవాడు. కాబట్టి మనము జీవాత్మ కలిగియున్నామని బైబిల్లో చెప్పబడింది. అందువల్లే మనం ప్రత్యేకించబడినవారమని గ్రహించాలి. ప్రతి జీవిని భూమి చేసింది. మనలను మాత్రం దేవుడు తన

6లో...

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్, వై.ఎల్. రవిరాజు ఫోన్ : 9985656511

**Head Office :** 16-461, J.B Nagar, Sector - 5, Arilova, Visakhapatnam - 530 040
Andhra Pradesh, India. **9490266640, 9346960601**
christavanaadu1@yahoo.co.in,christavanaadu@gmail.com / y_kanakaraju1@yahoo.co.in

***ఎందుకు?!:*** 'క్రైస్తవనాడు'లో హైందవపండితులు, ఇతరులు, సినిమావాళ్లు చెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆయా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు, సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయాల సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు ఇంత ఘనతిచ్చారు దేవుడు! అందుకు 'దేవునికి స్తోత్రము'.

సం॥ చందా ₹200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9490266640, 9346960601 నంబర్లకు ఫోన్ చేయండి.

# సఫలులా? నిష్ఫలులా?

(పాఠకుల కోరికపై మరోసారి ఇవ్వడమైనది)



మాదం బాస్కర్, కడప

**క్రైస్తవనాడు పాఠకులకు వందనములు.**

***సఫలులా? నిష్ఫలులా? ధ్యానించండి!***

**సఫలులు :** ఈ లోకములో ఎన్నో విషయాల్లో సఫలులమవ్వాలని సతతము ప్రయత్నాలు చేస్తుంటాము. కొన్ని విషయాల్లో సఫలమవుతాము. మరికొన్ని విషయాల్లో అసలు సఫలం కాలేము. కారణమేమిటి? అసలు ఎవరు సఫలులవుతారు? అని వాక్యాన్ని చదివితే. మత్తయి 13:23 వచనం ఇలా చెప్తుంది. వాక్యము విని గ్రహించువారు. అట్టి వారు సఫలులవుతారని దేవుడు తెలియజేస్తున్నాడు.

విత్తువాని ఉపమాన భావము చూస్తే మనుషులు 4 రకములుగా వున్నారు. అందులో మొదటి రకం త్రోవ ప్రక్కన విత్తబడినవారు, రెండవ రకం రాతినేలను విత్తబడినవారు; మూడవ రకం ముండ్ల పొదలలో విత్తబడినవారు; నాల్గవ రకం మంచినేలను విత్తబడినవారు. అయితే వీరందరిలో నాల్గవ రకమునకు చెందినవారు సఫలులై ఫలిస్తారు అని యేసుప్రభువు చెప్పారు.

**ఎన్నిరెట్లు ఫలింపు :** ముప్పదంతలు; అరువదంతలు; నూరంతలు మీరు ఫలించి అభివృద్ధి పొందుడి అని వాగ్దానము చేసి ఆశీర్వదించిన దేవుడు ఒక వ్యక్తిని అతని జీవితాన్ని ఒకొక్కమెట్టుగా ఒక క్రమమైన విధానములో ఫలింపజేస్తాడన్నది మనము ఎరుగవలసిన ఆత్మీయ సత్యము. ఇక్కడ దేవున్ని క్రమానికి కర్తగా, వాగ్ధానాన్ని నెరవేర్చే మాట తప్పని దేవుడుగా చూస్తున్నాం. ఇలా దేవుడు మనలను సఫలీకృతులనుగా చేయాలంటే మనము తప్పక దేవుని వాక్యము విని గ్రహించాలి. ఎందుకంటే ఆ వాక్యమే దేవుడైయుండెను అని పరిశుద్ధ గ్రంథము స్పష్టంగా తెలుపుచున్నది.

**ఏ ఏ విషయాల్లో సఫలమవ్వాలి?**

***1. కార్యము సఫలము చేసినవాడు ఆది 24:12, కీర్తన 57:2***

జీవితములో మనకు అప్పగించిన కార్యాలు సఫలము కావాలంటే లేక మనము చేయవలసిన కార్యములు సఫలమవ్వాలంటే నీకు నీవుగా నాకు నేనుగా సఫలము చేసుకోలేము. ఆయన మాటవింటూ దాన్ని మనము గ్రహించి లోబడితే తానే మన పక్షాన కార్యము చేయు వాడైయున్నాడు. నాడు ఎలియాజరు పక్షాన కార్యము చేసిన దేవుడు నేడు మన పక్షాన కార్యము సఫలము చేయువాడైయున్నాడు.

***2.ప్రయాణమును సఫలము చేసిన వాడు ఆది 24:56, కీర్తన 121:7***

అనేక రకముల వాహనాల్లో ఈనాడు మనుషులు ప్రయాణము చేస్తున్నారు. అయితే ఎప్పుడు ఎక్కడ ప్రమాదాలు జరుగుతాయో ఏ ప్రయాణీకుడు దేనిలో ప్రమాదానికి గురై మరణిస్తారో తెలియని పరిస్థితి నేడు మన ముందున్నది. అయితే మనలను, మన ప్రయాణమును దేవుడు దీవించి మన రాక పోకలయందు తాను తోడైనిరంతరము కాపాడుచున్నాడని వాక్యము ద్వారా తెలుపబడినది నిజమే. సదాకాలము మీకు తోడైయుందును అని శిష్యులతో చెప్పిన దేవుడు ఇప్పుడు మనతో కూడా చెప్పడమేకాక నిజంగా ఇంతవరకు తోడైయుండి మన ప్రయాణాన్ని సఫలము చేసియున్నాడు. ఎంతో మంది ప్రమాదాల్లో మరణించిన వారిని చూశాం. కాని మనం సురక్షితంగా ప్రయాణిస్తున్నామంటే కారణం దేవునితోడు.

***3. పనులన్నిటిని సఫలపరచును యెషయా 26:12***

ఈ మాట చదివినప్పుడు మనకు తప్పక యోసేపు జ్ఞాపకము రావాలి. ఎందుకంటే-ఆదికాండము 39:3 వచనంలో ఇలా వ్రాయబడింది. యెహోవా అతనికి తోడైయుండెను గనుక అతడు చేయునదంతయు యెహోవా సఫలము చేసెను. ఇది ఫోతీపరను ఇంటిలో యెహోవా అతనికి తోడైయుండెను గనుక.... అతడు చేయునది యావత్తు యెహోవా సఫలమగునట్లు చేసెను. ఆది 39:23 ఇది చెరసాలలో ఫరో- దేవుడు ఇదంతయు నీకు తెలియపరచెను గనుక నీవలె వివేకజ్ఞానములు గలవారెవరును లేరు..... చూడుము. ఐగుప్తు దేశమంతటి మీద నిన్ను నియమించి యున్నానని యేసేపుతో చెప్పెను. ఇది దేశములో ఇంటిలోను, చెరసాలలోను, దేశమంతటి మీదను దేవుడు అతని అధికారినిగా నియమించి తన సమస్తమును సఫలము చేసెను. ఎందుకు దేవుడు సమస్తమును సఫలము చేశాడు?

***యోసేపు సఫలమవుటకు అతనిలో నున్న 5 సుగుణములు 'ప్రధానంగా'.***

ఎ)యధార్ధవంతుడు (ఆది 37:2)

బి)నమ్మకమైన గృహనిర్వాకుడు (ఆది 39:5-6)

సి)పాపమునుండి పారిపోయిన పవిత్రుడు (ఆది 39:11-12)

డి)దేవునికి భయపడువాడు, ఆయన్ను ధ్యానించువాడు (ఆది39:9,కీర్తన 1:23)

ఇ)ప్రతీకారము చూపని ప్రేమికుడు (ఆది50:18-21)

యెహోవా ధర్మశాస్త్రమును నందు ఆనందించుచు దివారాత్రములు దానిని ధ్యానించువాడు ధన్యుడు.... అతడు చేయునదంతయు సఫలమగును. సఫలమైన ఈ ఆత్మీయానుభవమును యోసేపులోను, యోసేపుకు రెండు తరాలముందున్న తన పితరుడైన ఇస్సాకులో కూడా స్పష్టంగా చూడగలము.

"సాయంకాలమున ఇస్సాకు పొలములో ధ్యానింపబయలువెళ్లి కన్నులెత్తి చూచినప్పుడు ఒంటెలు వచ్చుచుండెను. ఆది 24:63.

ఇస్సాకు ఆ దేశమందున్నవారై విత్తనమువేసి ఆ సంవత్సరము నూరంతలు ఫలము పొందెను. యెహోవా అతనిని ఆశీర్వదించెను గనుక ఆ మనుష్యుడు గొప్పవాడాయెను. (ఆది 26:12-13)... క్రమక్రమముగా అభివృద్ధి పొందుచు వచ్చెను."

***నిరీక్షణ సఫలమగును గలతీ 5:5, థెస్స 4:13-17***

లోకములో కోట్లమంది మనుషులు నిరీక్షణకు అర్థము, నిజమైన పరమార్థము తెలియని వారున్నారు. అందుకే నాడు థెస్సలోనిక సంఘముతో పౌలు; నేడు మనందరితో దేవుడు ఇలా తెలియజేస్తున్నాడు. సహోదరులారా, 'నిరీక్షణలేని యితరులవలె' మీరు దు:ఖపడకుండునిమిత్తము, నిద్రించుచున్న వారిని గూర్చి మీకు తెలియకుండుట మాకిష్టములేదు. యేసుమృతిపొంది తిరిగిలేచెనని మనము నమ్మిన యెడల, అదే ప్రకారము యేసునందు నిద్రించినవారిని దేవుడాయనతోకూడా వెంటబెట్టుకొని వచ్చును..... కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడా ఉందుము. నిజమే; యేసుక్రీస్తునందున్న క్రైస్తవులకు శరీర మరణము నిద్రతో సమానం. నిద్రించినవారు ప్రకాశమానమైన తేజస్సుతో తిరిగి లేస్తారు. దేవుడువారిని లేపుతాడు అట్టి నిరీక్షణ శుభప్రధమైనది, శ్రేష్టమైనది, సిగ్గుపరచనిది, నిలుచునట్టిది, స్థిరమైనది. ఎంత గొప్ప నిరీక్షణ! ఈ నిరీక్షణ ఫలము ఏమిటనగా నిత్యజీవం, పరలోకభాగ్యం. ఈ ధన్యత ఇతరులకు లేదు, కారణమేమిటనగా వారు క్రీస్తులో లేరు. దేవుని నమ్మినవారు కారు అందుకు వీరినే నిరీక్షణ లేని ఇతరులు అని వాక్యము స్పష్టంగా తెలియజేస్తున్నది.

గనుక ప్రియ సహోదరుడా, సహోదరీ! నిరీక్షణ ఫలము మనలో సఫలమవ్వాలంటే క్రీస్తునందు జన్మించాలి. క్రీస్తునందు జీవించాలి, క్రీస్తు ప్రభువునందు నిద్రించాలి. నీ జీవితం ఎలా ఉంది? ఆలోచించు.

***నిష్ఫలులు:*** భూలోకములో నిష్ఫలుల నిష్పత్తే ఎక్కువగా కనపడుతుంది. నిష్ఫలులు అనగా ఫలించనివారు, నిష్ప్రయోజకులు నిష్ఫలులగుటకు కారణాలు : మత్తయి 13:22, లూకా 19:20, యోహా 15:2

***1) ఐహిక విచారము :*** ఇహసంబంధమైన వాటి విషయమై విచారిస్తూ అనగా తినుట, త్రాగుట, సుఖించుట, శరీరసంబంధమైన వాంఛలు కలిగియుండటము ఎంతో ప్రమాదకరం. స్త్రీ వ్యామోహము, పదవీ వ్యామోహము, వస్తు వ్యామోహము ఇవన్నీ కూడా ఐహిక విచారములే ఇవి మనలను నిష్ఫలులుగా చేస్తాయి.

***2) ధనమోసము :*** ధనవంతుడు తనధనాన్నే దైవముగా భావించి నిత్యత్వమును లేక నిత్యజీవమును పోగొట్టుకున్నట్లు బైబిల్లో దేవుడు సెలవిస్తున్నాడు.

5లో...

## రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లలో వాక్యానుసారంగా వివరించే అంశాలు...!

❑ క్రైస్తవులకు ముగ్గురు దేవుళ్ళా?! ❑ యేసుక్రీస్తు దేవుడు కారా? ❑ 'సిలువ, దానికో ఛున్నీ' (సిలువ, దానికో ఛున్నీలాంటి వస్త్రం ఉన్న చిత్రాలు చూపే క్రైస్తవులు విశ్వాసులకు నేర్పేదేంటి? అవి చూపుకి అందంగా కన్పడినంతమాత్రాన దేవుని వాక్యానికి అనుకూలమని భావించవచ్చా?) ❑ యేసుక్రీస్తు ఫొటో ఇంట్లో ఉండొచ్చా? ఉండకూడదా? ❑ క్రీస్తు సంఘమే పరలోకం వెళ్తుందా? ❑ వివాహాల్లో హిందూ సాంప్రదాయాలు పాటించొచ్చా? ❑ మూడుముళ్ళు... తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలకు సాదృశ్యమా? ❑ యెరూషలేమును గూర్చి క్రైస్తవ టి.వి.చానళ్లలో చెబుతున్నది లేఖనానుకూలమా? ❑ బైబిల్‌పై క్రైస్తవేతరుల, ఇస్లాం బోధకుల ప్రశ్నలకు జవాబులు ❑ తప్పుడు బోధకుల నోళ్లు మూయించేది విశ్వాసులే! ❑ ప్రార్ధనా వీరులా..?! ❑ స్వస్థతావరం గల భక్తులా..? ❑ ప్రవచనాలు చెప్పగలరా..? ❑ పరిచర్యా ముసుగులో ఆస్తులు కూర్చుకొనుట తగునా? ❑ తీర్పు తీర్చకూడదా? ❑ సేవకులను ఏమీ అనరాదా? ❑ షరరరబ్బబ్బబ్బబ్బ ఇదో భాషా? ❑ తెలుగు బైబిల్లో తప్పులున్నాయా? ❑ హీబ్రూ గ్రీకు భాషలు నేర్చుకొనుట తప్పనిసరా..? ❑ 'బహిరంగంగానే అబద్ధాలు' (సభల్లో... 'ఇదిగో ఇక్కడ పరిశుద్ధాత్మ దేవుడు సంచరిస్తున్నాడు', "ఆయన గాయపడిన హస్తం మనపై అల్లాడుచుండుట చూస్తున్నా.." అనుట వింటాం! ఆ మాటలు నమ్మవచ్చా..?) ❑ సంఘాల్లో, ఫెలోషిప్పుల్లో రాజకీయాలు? ❑ బైబిల్ ఎరుగని కాపర్ల, నాయకుల పిల్లలు! ❑ 'మొదట యేసే తర్వాతంతా కాసే!' (మొదట్లో 'యేసు'ప్రభువు! తర్వాతి దినాల్లో 'కాసు'ప్రభువే!) ❑ రూపాయలకు డిగ్రీలు, డాక్టరేట్లు అమ్ముకుంటున్న బోగస్ బైబిల్ కాలేజీలు! ❑ అనాధలను ఆదరిస్తామంటూ అడుక్కుతింటున్నవారెందరో! 'సొమ్ము అనాధలది సోకు వీళ్ళది, వీరి పిల్లలది'. ❑ ఆశీర్వాదమంటే స్కార్పియో, స్కోడా కార్లు, మేడలేనా? ❑ 'సేవకివ్వబడిన సొమ్ములు ఆస్తులుగా మారుతున్న వైనం!' (సేవకివ్వబడిన సొమ్ములతో ఎకరాలకు ఎకరాలు స్థలాల్లో క్యాంపస్‌లు నిర్మించుకొనుటను బైబిల్ సమర్థిస్తుందా?) ❑ రూమాళ్ల వ్యాపారం ❑ 'మోసాల్లో ఇదోరకం!' (మా టి.వి. ప్రోగ్రాం స్పాన్సర్ చేసి బాగుపడ్డారు) ❑ దెయ్యాలు వెళ్లగొడతామంటుంటారు ❑ అమాయక విశ్వాసులను మభ్యపరిచి మోసగించే 'లైవ్ ప్రోగ్రాములు' ❑ 'దేవుడు ఇప్పుడే మాట్లాడాడు, కన్పడ్డాడు' అంటూ మోసగిస్తారు.

## శనిగ్రహ వలయాల్లో వానజల్లులు



శనిగ్రహ వలయాలు స్వంతంగానే వర్షాన్ని ఉత్పత్తి చేస్తాయని ఆ వర్షం ఆ గ్రహంలోనే కురుస్తుందని ఖగోళ శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. వర్షంలోని నలుసులు గ్రహ వాతావరణంలో ఉంటాయని అవే వర్షంగా ఆ గ్రహంలోనే కొన్ని చోట్ల కురుస్తుంటాయని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

# చాకిరేవు

-ఎడిటర్

## 'లోకంలో' గొప్పోళ్లే మరి! 'దేవునిలో' దౌర్భాగ్యులేమో?! సరిచూసుకోండి!!!

❑ కీస్తులో 'సర్వీసు' 30 ఏళ్లకు పైమాటే? ❑ లోకంలో.... జీవితాంతం వరకు ❑ ఆస్తులకేం తక్కువలేదు ❑ సంఘంలో సమాజంలో గౌరవం లేదు ❑ సేవలో భ్రష్టత్వం ❑ సహకారంలో నిత్య దరిద్రం ❑ వాగ్దానాలకు కొదువలేదు ❑ వాగ్దానాలు నెరవేర్చుట లేఖనం నెరవేర్వన్నది గ్రహింపులేదు ❑ ఇట్టివారే దేవునిలో దౌర్భాగ్యులు ❑ ఇవి లేఖన పండితుల చర్చల్లో వినబడే మాటలు; మీరేంమంటారు?

★ *వెదజల్లి అభివృద్ధి పొందువారు కలదు. 'తగిన' దానికన్నా 'తక్కువ' ఇచ్చి 'లేమికి' వచ్చువారు కలరు.*

మీరిట్టికోవకు చెందినవారు కారాదనే మా ఆశ ఆకాంక్ష. మీ స్తోమతను బట్టి 'తగిన' దాన్ని మీరివ్వాలి. అంతేగాని ఏదో ఇచ్చాం కదా అని అనుకోరాదు. మన పరిస్థితి, హోదానుబట్టి ఇవ్వగలగితేనే మేలు. లేఖనం చెప్పిన సత్యమది. క్రీస్తు వెలుగులో నడువని, తన వెలుగును లోకానికి ప్రకాశింపనియ్యని ప్రతీ క్రైస్తవులు వెలుగువారమని చెప్పుకున్నా.... వారు చీకటి వారేనని లేఖనం బయల్పరస్తుంది.

మనం మహిమనుండి అధిక మహిమ పొందవలసిన వారం. మన వెలుగు (ధనంకాదు) ప్రకాశించాల్సిందే. మీరు దేవుని వలన ప్రకాశిస్తున్నారా? లేక ధనం వలన మీకు గుర్తింపొచ్చిందా? దేవుని వలనైతే అజరామరం. ధనం వల్లనైతే కడకు ఇస్కరియోతుయూదా మరణం తథ్యం. ఇది లేఖన సత్యం. గ్రహించుట అందరికీ అత్యావసరం. ★ *ధనమును నమ్ముకొనువాడు పాడైపోవును.*

## ఇచ్చుట నీవలనైతే.....!

★ **యెహోవా ప్రమాణము చేసియున్నాడు; ఆయన మాట తప్పనివాడు.**

వాగ్దానం నెరవేర్చని వారు లేఖన వ్యతిరేకులే! అందువల్ల మాటిచ్చే ముందే ఆలోచించండి. లేఖన వ్యతిరేకత ఆశీర్వాదాలను దరిచేరనివ్వదు. అందువల్ల ఎంతున్నా మన:శాంతుండదు. ఎందుకంటే శాంతినిచ్చే యేసు (వాక్యం) మీ దగ్గరలేరు కాబట్టి. వాక్య వ్యతిరేక క్రియల్ని మన బ్రతుకుల్లో దినదినం త్రుంచుకొనే అలవాటు చేసుకొనుట మేలు. తద్వారానే దేవుడు తన క్రియల్ని మనయందు లోకానికి కన్పరచి మనల్ని మహిమ పరచుట 'కడవరకూ' చూడగలం.


★ **దినమెల్ల ఆశలు పుట్టుచుండును. నీతిమంతుడు వెనుకతీయక ఇచ్చుచుండును**

పై వాక్యము ఎమంటుందో చూశారుగా! రోజంతా ఎదో ఒకటి కొనాలనో, ఇంకా ఇంకా సంపాదించిదాయాలనో ఆశలు పుడుతూనే ఉంటాయి. అలా చూస్తే... సంవత్సరపొడుగునా.... ఇంకా లోతుగా ఆలోచిస్తే జీవితాంతం వరకు ఆశలు పుట్టి దేవుని పరిచర్యలకు ఇవ్వనివ్వదు. అయితే నీతిమంతుడు అన్నమాట ప్రకారం చేయి వెనుక తీయక ఇస్తాడని దేవుడే పై లేఖనం ద్వారా మనకి బయల్పరుస్తున్నారు. దైవానుకూలురై ఆశీర్వాదాలు పొందుతారో లేక దైవవ్యతిరేకులై'పోతారో' మీ ఇష్టం!

★ **విశ్వాసఘాతుకుల మాటలు ఆయన వ్యర్థము చేయును.**

మనమిచ్చిన వాగ్దానపూర్వకమాటలైనా, దేవుని కొరకు చెప్పేవైనా, మరింకెలాంటివైనా ఫలించాలంటే మనం దేవుని యెడల విశ్వాసులమైయుండాలి. చెప్పిన మాటలు ఫలంచలేదంటే దాని క్కారణం వారు విశ్వాసఘాతుకులేనన్న మాట! ఇవి లేఖన సత్యాలు. అందరూ గ్రహించి అనుసరించి ఆచరించుటమేలు.

## రోదసీ ధార్మికత ప్రభావంతో వ్యోమగాముల్లో కేన్సర్ ప్రమాదం



రోదసీ యాత్ర వల్ల వ్యోమగాములకు పేగు కేన్సర్ దాపురించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని భారత సంతతికి చెందిన శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. జార్జిటౌన్ లొంబార్డి కాంప్రహెన్సివ్ కేన్సర్ సెంటర్‌కు చెందిన పరిశోధకులు ఈ మేరకు ప్రయోగాలు ఎలుకపై చేశారు. కిరణ ధార్మిక ప్రభావం వల్ల ఎలుకలోని చిన్న పేగుల్లోని కేన్సర్ కణాలు శక్తి వంతమౌతాయని తెలుసుకున్నారు. ట్యూమర్లు పేగులో వృద్ధి చెందడానికి దోహదపడతాయని కనుగొన్నారు. నాసా ఈ పరిశోధనకు ఆర్థికంగా సహకరించింది. ఎందుకంటే రోదసీ యాత్రికులకు కేన్సర్ చిక్కు ఎదురుకాకుండా ఉండేలా రాకెట్ డిజైన్లు శాస్త్రవేత్తలు రూపొందించాలని సూచించడానికి ఈ పరిశోధన పనికి వస్తుందని శాస్త్రవేత్తలు శుభంకర్ సుమన్, కమల్ దత్తా చెప్పారు.

## జూలై...నాడు! History...'JULY'!

❖ క్రీ.శ. 1905 లో అల్బర్ట్ ఐన్‌స్టీన్ సాపేక్షసిద్ధాంతాన్ని (థియరీ ఆఫ్ రిలెటివిటీ) ప్రతిపాదించాడు. క్రీ.శ. 1919లో అంతర్జాతీయ కార్మిక సంస్థ స్థాపన.

**ఏప్రిల్ 11**

❖ క్రీ.శ. 1633లో భూమి గుండ్రంగా ఉందన్న కోపర్నికస్ సిద్ధాంతాన్ని బలపరచిన గెలీలియో గెలీలీని రోమ్‌లో మత పెద్దలు విచారించడం మొదలుపెట్టారు.

❖ క్రీ.శ. 1861లో అమెరికా అంతర్యుద్ధం ప్రారంభం. అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన అబ్రహాం లింకన్ (రిపబ్లికన్) బానిసత్వాన్ని పొడిగించేది లేదనీ, పైపెచ్చు నిషేధిస్తామనీ ప్రకటించడంతో ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ 11 రాష్ట్రాలు 'కాన్ఫెడరేట్ స్టేట్స్ ఆఫ్ అమెరికా' పేరుతో ఏకమై అమెరికా నుంచి విడిపోయాయి. నాలుగేళ్ల పాటు సాగిన ఆ అంతర్యుద్ధంలో లింకన్ నాయకత్వంలోని అమెరికా యూనియన్ గెలిచి బానిసత్వాన్ని రద్దు చేసింది.

**ఏప్రిల్ 12**

❖ క్రీ.శ. 1865లో వాషింగ్టన్‌లోని ఫోర్డ్ థియేటర్‌లో నాటకం చూస్తున్న అమెరికా అధ్యక్షుడు అబ్రహాం లింకన్‌ను జాన్‌విల్కీస్ బూత్ వెనక నుంచి తుపాకీతో కాల్చాడు. మార్నాడు ఉదయం 7.22కు లింకన్ మరణించినట్లు ప్రకటించారు.

❖ క్రీ.శ. 1891లో భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ జననం.

**ఏప్రిల్ 14**

❖ క్రీ.శ. 1945 రెండో ప్రపంచయుద్ధం – ఇటలీలోని జర్మనీ సైన్యం అమెరికా, రష్యా, బ్రిటన్ తదితర దేశాల నేతృత్వంలోని సంకీర్ణ సైన్యానికి బేషరతుగా లొంగిపోయింది. దీనితో పరాజయం పరిపూర్ణమనుకున్న హిట్లర్ మనసులో ఏం ఆలోచించుకున్నాడో ఏమో... అప్పటికి చాలా ఏళ్లుగా సన్నిహితంగా ఉంటున్న ఇవాబ్రౌన్‌ను పెళ్లిచేసుకున్నాడు. తన ఆస్తులన్నీ పార్టీకి చెందాలని ఆఖరి విల్లు, పొలిటికల్ టెస్టిమెంట్లు చేయించాడు. తాను ఎలా ఆత్మహత్య చేసుకోవాలో సూచించామని వ్యక్తిగత వైద్యుడు వెర్నర్ హస్సేను అడగ్గా సైనేడ్ (విషం) తీసుకుని, తలపై తుపాకీతో కాల్చుకోవాల్సిందిగా అతను సూచించాడు. ఆ సలహా మేకు జర్మనీ డెత్‌స్క్వాడ్ 'ఎస్సెస్' నుంచి సైనేడ్ క్యాప్స్యూల్స్ తెప్పించాడు.

**ఏప్రిల్ 29**

❖ క్రీ.శ.1870 భారతీయ చలన చిత్ర పితామహుడు దాదాసాహెబ్ ఫాల్కే జననం.

**ఏప్రిల్ 30**

మనిషి జీవించునప్పుడొకలా! మరణించిన తర్వాతిలా!! ఇదేం చోధ్యం!!!

## లోకంపోకడ.!

❐ బ్రతికున్నంతకాలం ఎవరైనా చేసిన కార్యాలు ప్రచురించినా లేక ప్రకటించినా తెగ పొగడుతున్నాడని అంటారు. అదే ఆ వ్యక్తి చనిపోయిన తర్వాత ఆ వ్యక్తి చేయని కార్యాలు చేసినట్లు ప్రచురించినా లేక పొగడినా ఎవ్వరేం అనరు!

❐ బ్రతికున్నంతకాలం ఆయా వ్యక్తులు ఏం చేసినా ఏదో లోపం చూపెడుతుంటారు. వీలున్నంతమట్టుకు విమర్శిస్తుంటారు. అదే ఆయా వ్యక్తులు చనిపోయిన తర్వాత విమర్శించిన వాళ్లే ఉన్నవీ, లేనివి కల్పించి పొగడుతుంటారు.

❐ ఎవరిగురించైనా వారు బ్రతికున్నప్పుడే వారు చేసిన మంచికార్యాలను బట్టి వారిని అభినందించాలి. అప్పుడు వారు మరెక్కువ మంచి కార్యాలు చేయుటకు ప్రయత్నిస్తూ చేస్తూనే ఉంటారు. అదే వారు చనిపోయిన తర్వాత వారి పార్థివ శరీరం వద్ద ఎవరెన్ని పలుకులు పలికినా వారు వినలేరు. దాని వల్ల వారికే ఆనందము ఉండదు.

❐ బతికున్నప్పుడే ఎవరి గురించైనా వారి వారి క్రియల్నిబట్టి అభినందించటమో లేక ప్రేమతో కూడిన సద్విమర్శలతో సరిచేయుటమో చేయుటమేలు.

-ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు

బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....



ధుర్బోధకులకు చెక్ పెట్టే....?!

# “దేవుని జ్ఞానము చెప్పినదేమనగా”

**ప్రభువునందు ప్రియులకు,**

మనలో అనేకులు దేవునికే మహిమ అనుట వింటుంటాం. అలాగే మరి కొందరు మహిమా బలమని, ఇంకొందరు మహిమా ఘనతాప్రభవములు యెహోవాకే అని అంటుండడము కూడా వింటుంటాము. దేవునికి అలా అందరూ స్తుతి చెల్లించుట మంచిదే. కాని మనం చెల్లిస్తున్న మహిమా బలములు దేవుని లేఖనం ప్రకారం సరిపోయాయా అని సరిచూసుకొను వారెందరుంటారు? ఆలోచించాలి! క్రైస్తవనాడు పాఠకులందరూ దేవుని చిత్తప్రకారం మహిమా బలములను దేవునికే చెల్లించాలన్న ఆసక్తే ఈ వివవరణ. ఇక చదవండి..! క్రైస్తవులు జరిపే మీటింగుల్లోనైనా, కూటముల్లోనైనా ఎవరు ఎక్కువగా మహిమ పర్చబడుతున్నారో మీరెరుగంది కాదు. ఆయామీటింగులు ఏర్పాటుచేసిన వారు పొందేంత ‘మహిమ’ దేవునికెక్కడిది? ఆలోచించాలి. అలాగే వేదిక లెక్కినవారు అవి నిర్వహించుటకు అవసరమైన వాటిని సమకూర్చిన వారిని, ప్రసంగీకులను పొగడేందుకు ‘అధికసమయం’ కేటాయిస్తుంటారు. ఇక దేవునికెక్కడిది మహిమ? ఆలోచించాలి. మీటింగు మొదట్నుండి చివరకొస్తున్నవరకు ‘అన్నింటికి’ సమయముంటుంది! దేవుని వాక్యానికి తప్ప!! ఇక దేవునికి మహిమెక్కడిది? ఆలోచించాలి. ఎందుకంటే దేవుడంటే ఎవరు? బైబిలేం చెప్తుంది? ఆలోచించండి. బైబిలు “వాక్యము దేవుడైయుండెనని” ఖచ్చితంగా చెబుతుంది. ఇప్పుడు చెప్పండి ప్రియులారా? దేవుడైయున్న వాక్యానికి తగుసమయమివ్వక మిగత అన్నింటికి సమయాన్నిచ్చువారు దేవునికి మహిమను చెల్లించినట్లా? ఆలోచించాలి. ఇంకొందరైతే.. సమయం చాలా అయిపోయింది, ముగించేస్తాను.. ముగించేస్తాను అంటూ చెప్తూ అప్పటికే నీరసించిపోయున్న విశ్వాసులకు కొంతసేపట్లో అయిపోతుందన్న నమ్మకం కల్గించడానికి నానాపాట్లూపడుతుంటారు? ఇక వాక్యమైన దేవునికి “తగిన మహిమెక్కడిది?” ఆలోచించాలి. ఇటువంటి అనేక లోపాలతో సభలు, కూటములు, ప్రార్ధనలు జరిపేవారందరూ వారిని వారు మహిమ పర్చుకొనుటకే అధిక ప్రాధాన్యమిస్తారేగాని దేవునికి మహిమెక్కడిదండీ అని తమ బాధను వ్యక్తపరచే వాక్యాసక్తులకు అనగా దేవాసక్తులకు సమాధానమేమి ఇస్తారు? ఆలోచించాలి. వాక్యంలో మీరు యెహోవాకు ‘తగిన’ మహిమను చెల్లించుడి అని ఉంది. పైన వ్రాయబడిన విధంగా కార్యక్రమాలు జరిపేవారందరూ దేవునికి ‘తగిన’ మహిమ చెల్లిస్తున్నారో లేదో ఈపాటికే మీకు అర్ధమైయుండాలి. అయినా మీకు అర్ధంకావట్లేదంటే.. మీరు కూడా ఖచ్చితంగా ఆకోవకే చెందినవారైయుండాలి! దేవుని స్తుతిస్తూ పరిచర్యలు చేయువారెవరైనా అలా ఉండతగదు సుమా! మనకు అనుదినం తన కృపామహాదైశ్వర్యాలను అనుగ్రహిస్తున్న దేవునికే మనద్వారా మహిమాబలములను చెల్లింపబద్ధులం. తద్వారానే మనమూ మహిమను ఇహంలోను పరంలోనూ పొందగలం.

ఈ చిన్న ఉదాహరణ చదవండి! ముఖ్యమంత్రి చేసిన పనులను బట్టి ఆయన్ను సన్మానించువారు ఏర్పాటు చేసిన వేదికపై ఎవరు ఎక్కువగా మహిమ పర్చబడుతున్నారు? ఇంకెవరు! ముఖ్యమంత్రినే అందరూ మహిమపరుస్తారు. అయన ద్వారా టిక్కెట్టు పొందిగెల్చిన స్థానికనాయకులు ఆయా సభల్లో ఎక్కడా తమ ఆధిక్యతను కనబర్చరు. ప్రతి విషయంలోను ‘ముఖ్యమంత్రినే’ ఘనపర్చుట చూస్తుంటాం. లోకస్థులు తమను నడిపించే, ఆదరించే, పోషించే నాయకున్నే అంతఘనపరిస్తే మరి మనకెన్నో ఇహంలో ఇనస్తూ, పరలోకాన్నేరాబోవు జీవితంలో ఇస్తున్న తండ్రియైన దేవునికి, కుమారుడైన యేసుక్రీస్తు వారిని మనమెంత మహిమపర్చబద్ధులమో అలోచించాలి.

పైన చదవబడిన వాక్యంలో ‘బలములను’ అని ఉంది. అంటే మనకున్న బలాలాతో సంపూర్ణంగా ఆయన్ను మహిమపర్చాలి. భౌతికబలమైనా, ఆధ్యాత్మికంగా తీసుకొంటే (దేవుడే మన బలం) మన బడ్డలు కూడ మనకు బలమేనని గ్రహించగలం. కాబట్టి దేవున్ని మనలో నింపుకున్నప్పుడు ‘కుటుంబంతో సహా’ మనకున్నవాటితోనే ఆయన్ను సంపూర్ణంగా మహిమపర్చగలం. అట్టి స్థితిగల ప్రతి కుటుంబం దైవాశీర్వాదాలకు నోచుకుంటుందని బైబిలే మనకు భరోసా ఇస్తుంది. ఇక మనకు బెంగెందుకు! అనుమానమెందుకు! దేవుడు మనకిచ్చిన వాటితో ఆయన్నే ‘పూర్ణంగా’ మహిమపర్చుదాం. తద్వారా దేవుని కృపమనయెడలను మనవారందరియెడలను బహుగా విస్తరించగలదు. చివరగా ఇంకో చిన్న వివరణ చదివి బలపడండి. మనచేతల్లోను, ప్రార్ధనల్లోను యెహోవాకు ‘తగిన’ మహిమనివ్వాలి. ఇస్తున్నామనే అనేకులు భ్రమపడుతుంటారు కాని ఇచ్చుటలేదని తామెరుగగరు? ఇది ఆశ్చర్యకరమైన సంగతి.

దేవుని శక్తిసామర్ధ్యాలను అంచనా వేయుట ఎవరితరం? అందరికి అసాధ్యం. బైబిలు చదువుచున్న మనకా ‘భాగ్యం’ దక్కింది. అలా ఆలోచిస్తే ఆయనకు తగిన మహిమ మనం చెల్లించినట్లే. కొందరి ప్రార్ధనల్లోనైతే తాము కొంత కష్టపడితే జరిగే కార్యాలను గూర్చి కూడా దేవుని వేడతారు. ఇది తగదని గ్రహించాలి. మనకు అసాధ్యమైనవి దేవునికి సాధ్యమని లేఖనం చెప్తుంది. కాబట్టి మానవులంగా మనకు అసాధ్యమైనవి అనగా మన చేయిదాటిపోయిన, లేక చేయలేనటువంటి కార్యాలను గూర్చి దేవునివేడాలి. అపుడే దేవునికి ‘తగిన’ మహిమ మనం చెల్లించినట్లు. ఓ చిన్న ఉదాహరణః వీధి కాలువకు గట్టు పాడైతే ముఖ్యమంత్రికి మొరపెట్టం గదా! వార్డుమెంబరు పని అది. ముఖ్యమంత్రి అంతటి వారిని చేసిపెట్టమని అడిగే పని అంతటిదైయుండాలి. అందుకు తగ్గ గుర్తింపు కూడా ఆయన దగ్గర అడిగిన వారికి ఉండాలి. లోకంలోనే ఇలా ఉంటే, సర్వోన్నతుడైన దేవునిని మనం అడిగినవి, ప్రార్ధించిన అంశాలు ఎట్టివై ఉండాలో గ్రహించండి. సర్వోన్నతున్ని ఉన్నతత్వాన్ని తగ్గించే ప్రార్ధనైనా, విజ్ఞాపనైనా లేక దేవునికోసం మనం చేసేపనేదైనా దేవునికి ‘తగిన’ మహిమను ఇవ్వలేవని గ్రహించుట అత్యవసరం.

కాబట్టి మనందరం దేవుని కోసం చేయు పనులన్నిటియందును, ప్రార్ధన, విజ్ఞాపనల యందును ఆయనకు ‘తగిన’ విధంగా మహిమా బలములను చెల్లిద్దాం! ఏమంటారు? అవునంటారనే నా నమ్మిక. *-లైకెయూర్*

# దేవునికి ‘తగిన’ విలువివ్వాలి!

> **★ మహిమా బలములను యెహోవాకు చెల్లించుడి. యెహోవా “నామమునకు తగిన” మహిమను ఆయనకు చెల్లించుడి.**

## సఫలులా? నిష్ఫలులా?

*(4వ పేజీ తరువాయి....)*

దేవుడంటే భక్తి, విశ్వాసము ఉండవచ్చు కాని ధనము మనిషిని

మోసగించి దేవునినుండి దూరము చేస్తుంది. అంటే దేవుణ్ణి ఆరాధించవలసిన మనుషులు ఆ స్థానములో ధనానికి ప్రాధాన్యతనిచ్చి ఆ ధనవే దైవమని ఆరాధించే స్థితికి దిగజారిపోయారు. ఎంతమోసమో కదా. అందుకే 1తిమోతి 6:10లో ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము; కొందరు దానిని ఆశించి విశ్వాసము నుండి తొలగిపోయి నానా బాధలతో తమ్మును తామే పొడుచుకొనిరి. అని తెలియజేశాడు దేవుడు. అక్షరాల ఇది అనేక మందిలో జరిగింది. ఇస్కరియోతుయూదా కూడా ఈ కోవకు చెందినవాడు. ఈయన దేవుని విడిచి ధనమును ఆశించి చివరికి తనకు తానే చనిపోయాడు. ఐహిక విచారములు, ధనమోసము ముండ్లపొదలవంటివి. మనుషుల ఆత్మీయ జీవితము ఎదగకుండా అణచివేసేవి.

***3.అపనమ్మకము (లేక) అవిశ్వాసము :*** అపనమ్మకము లేక అవిశ్వాసము అనేది మనుషులను ఆత్మీయ అంధులుగా చేస్తుంది. ఉదా : సైన్సు శాస్త్రజ్ఞులు సహితం బొమ్మలకు సాగిల పడటం, బైబిలును క్రీస్తును విశ్వసింపకపోవడం. అందుకే విశ్వాసములేని మూర్ఖతరము వారలారా అని యేసుప్రభువు బాధతో పలికాడు.

***4)మంచి తరుణమును దుర్వినియోగ పరచుకోవడం :*** లూకా 19:20 -అంతట మరియొకడు వచ్చి -అయ్యా, యిదిగో నీ మినా; నీవు పెట్టనిదానిని ఎత్తికొను వాడవును, ఎత్తని దానిని కోయువాడవునైన కఠినుడవు గనుక నీకు భయపడి దీనిని రుమాలున కట్టి ఉంచి తినని చెప్పెను.

ఇలాగే ఈనాడు అనేకులు తమకు దేవుడిచ్చిన మంచి తరుణములను దుర్వినియోగపరచుకుంటు న్నారు. సోమరులై, కష్టపడక అక్రమంగా ప్రవర్తించు వారై యున్నారు. చెడ్డవారైన దాసులవలె దేవుడు అప్పగించిన భాద్యతలను నిర్వర్తించక జీవితమును నిష్ప్రయోజనంగా మార్చుకున్నవారు ఈనాడు ఎందరో వున్నారు. కాబట్టి నిష్ఫలుల స్థితి ఎలా వుందో దేవుడు హెబ్రీ 6:8లో తెలుపుచున్నాడు.

**నిష్ఫలులస్థితి :** శాపముపొంది, కాల్చివేయబడును. నాశనమే వారి అంతము ఎంత ఘోరం.

ప్రియ సహోదరుడా, సహోదరీ! నీవు ఏ జాబితాలో వున్నావు? “నీ జీవితం సఫలులై భౌతికంగా, ఆత్మీయంగా, ఆర్ధికంగా నూరంతలు ఫలించిన ఇస్సాకువలె, యోసేపువలె ఉందా?” “నిష్ఫలులైన ఇస్కరియోతు యూదావలె, ధనవంతుడైన యవ్వనస్తునివలె ఉందా?” ఏ జాబితాలో వున్నావో నిన్ను నీవే వాక్యపు వెలుగులో, ఈ క్రైస్తవనాడు సందేశంలో పరీక్షించుకో, సరిచేసుకో దైవాశీర్వాదములు పొందుకో.

## దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

*(3వ పేజీ తరువాయి....)*

పోలిక చొప్పున తన స్వరూపమున చేసి నాసికా రంధ్రములలో జీవాత్మ ఊదారని బైబిల్లో మాత్రమే చూడగలం.

**★ ఏలయనగా దేవుడు తన స్వరూపమందు నరుని చేసెను**

మనలను ఎక్కడ ప్రత్యేకించారో చూసారా! ఆయన స్వరూపమందు నిర్మించబడ్డాముకాబట్టే ఆలోచించే శక్తి, శాసించే శక్తి, దేనినైనా సాధించే ఆలోచన మనిషికి మాత్రమే ఉంది. దాన్ని బట్టే మనుష్యుల్లో అభివృద్ధి. ఎందుకంటే దేవుడు నరునికి మాత్రమే “మీరు ఫలించి అభివృద్ధి చెంది విస్తరించండి” అని చెప్పినట్లు బైబిల్లో చూస్తున్నాం. ఆ అభివృద్ధిలో లోపాల వల్లే నరజాతి అంతం మొదలైయింది. అభివృద్ధి దేవునిలో అయితే దేవుడు ఇంకా అభివృద్ధిచేస్తారు. గాని లోకంలో అభివృద్ధి చెందాలన్న యోచనతో దేవునికి అనేకులు దూరమైపోతున్నారు. దూరమైపోతున్నకొలది నరుడు నాశనానికి చేరువౌతున్నట్లే! దేవునికి విరుద్ధంగా చేసిన ఏ పనైనా నిలబడదు. అందుకే అనేకమైన ప్రకృతి వైపరిత్యాలు. దేవునిలో అభివృద్ధే మనకు మనవారికి శ్రేయస్కరమని మనం ఎరిగితే అదే మన అభివృద్ధికి తొలిమెట్టు. తదనుగుణంగా జీవిస్తూ క్రిందున్న దేవుని మాటను బట్టి ఆయన్ని స్తుతిద్దాం.

**★ ఆయన నిన్ను సృష్టించిన తండ్రికాడా? ఆయనే నిన్ను పుట్టించి స్థాపించెను.**

చదవండి! చదివించండి!! అందరికోసం ప్రార్థించండి!!!

# కోట్లకు పడగలెత్తిన మినిస్ట్రీలు! చేస్తున్న సేవలు?!

★ధనము హెచ్చినను దానిని లక్ష్యపెట్టకుడి.

## వారు చేస్తున్న పరిచర్యలు?! :

❑ ఆనాధపిల్లలకు శరణాలయాలు & చదువులు ❑ వితంతువులకు ఆదరణ

❑ సువార్తా సభలు ❑ టి.వి. పరిచర్య ❑ ప్రార్థనా గోపురాల నిర్మాణం

❑ ఎకరాల్లో స్థలాలు ❑ యూత్ సెమినార్లు ❑ వికలాంగులకు సహాయం

❑ కుష్టురోగులకు సేవ ❑ బైబిలు కాలేజీలు మొదలగునవెన్నో.....!

అనేక రకాల పరిచర్యల్లో పాటు పంచుకుంటున్నామని తద్వారా ప్రభువు పరిచర్య ఘనంగా చేస్తున్నామని కొందరు చెబుతుంటారు. అలా చేస్తే మంచిదే! అయితే అందరూ సక్రమంగా సేవాపరిచర్యలు చేస్తున్నారా? అన్న సందేహం ఆంధ్రా అంతటా క్రైస్తవుల్లో విన్పడుతోంది. అనేక చోట్ల వీటిపై తర్జనభర్జనలు జరుగుతున్నాయి. మినిస్ట్రీల్లో పరిచర్య ఘనంగా చేస్తున్నవారును లేకపోలేదు! సక్రమంగా చేస్తే క్రీస్తు బోధను ఎవరు అడ్డుకుంటారు బ్రదర్, యేసును నమ్మి బాప్తిస్మం పొందుటను అనేకులు ఎందుకు తప్పుపడతారు బ్రదర్ అని ప్రశ్నించువారెందరో. మినిస్ట్రీల పేరున అనేకులు చేస్తున్న సేవలు అందర్నీ ఎందుకు ప్రభావితం చేయలేక పోతున్నాయి. యేసును అందరూ నమ్ముటకు ఆటంకంగా ఏం ఉంటున్నాయి? ఎందుకిలా జరుగుతుంది? సేవంటే బైబిలు నిర్వచనమేంటి? తదితర వివరాలు వరుసగా ఇకపై క్రైస్తనాడుల్లో ఇస్తాం. చదివి 'వాక్యంలో' అనగా 'దేవునిలో' బలపడండి.

**★ అబద్ధమాడుట వారికి సంతోషము వారు తమ నోటితో శుభవచనములు పలుకుచు అంతరంగములో దూషించుదురు.... నా ఎత్తయిన కోట ఆయనే నేను కదిలింపబడను.**

*క్రైస్తవులకు బైబిలే ఆధారం. బైబిలును బట్టి వివరించబడే సంచలనాత్మక రచనలు 'క్రైస్తవనాడు'లోనే!*

## టిప్స్

❒ పడుకునేటప్పుడు మెడ కింద కచ్చితంగా తలగడలాంటిది పెట్టుకోండి. ఇలా చేయడం వల్ల కళ్ల కింద భాగానికి చక్కగా రక్త ప్రసరణ అవుతుంది. దీని వల్ల నల్లని వలయాలు ఏర్పడే అవకాశాలు తగ్గుతాయి. కళ్లవాపు సమస్యలు దరిచేరవు.

❒ వేడినీటిలో సర్ఫ్‌వేసి ఫ్రిజ్ లోపలి భాగాన్ని తుడవాలి. ఆ తరవాత వంటసోడా, వెనిగర్, అమోనియాను సమపాళ్లలో తీసుకుని అక్కడక్కడా చల్లితే దుర్వాసనలు పోతాయి. ఫ్రిజ్ శుభ్రపడుతుంది.

❒ చేతులకంటిన కిరోసిన్ వాసన పోవాలంటే కాస్త పెరుగుని చేతులకు రుద్దుకొని తరవాత సబ్బుతో కడుక్కుంటే ఫలితం ఉంటుంది.

అమృత వర్షిణి మ్యాక్స్ లిమిటెడ్

సేవింగ్స్ & క్రెడిట్ సొసైటీ

మరిన్ని వివరములకు సంప్రదించండి. ఫోన్ : 0891-6002999

# .....ఢీకొట్టి చూడండి! మరింత నేర్చుకోండి!!


'క్రైస్తవనాడు'లో బ్రదర్ వైకెయార్ మరియు వారి కుటుంబీకులు ఇస్తున్న వివరణలను కొందరు ధుర్బోధకులు తట్టుకోలేక వాటిపై బురదజల్లే కార్యక్రమాలు మొదలెట్టినట్లు వింటున్నాం. అట్టివారికి మాదో విన్నపం! మీకు చాతనైతే బైబిలునుబట్టి వాటిని తప్పని నిరూపించండి. వాటిని విశాఖలోనున్న 'క్రైస్తవనాడు' ప్రధాన కార్యాలయానికి వ్రాయండి. అందరి మేలు కొరకు, లేఖనాల్లో మరింత ఎదిగేందుకు వాటిని ఉచితంగానే ప్రచురించుటయేగాక వాటిపై తగిన విధంగా ప్రతిస్పందిస్తామని బ్రదర్ వైకెయార్ చెబుతున్నారు.

ఏ జ్ఞానమూ లేని అజ్ఞానపు కబుర్లతో, దొంగసాక్ష్యాలతో తామో గొప్పవారమంటూ మీ చుట్టూ ఉన్న మందను మోసం చేస్తూ భ్రమకు గురిచేయగలరేమోగాని, 'క్రైస్తవనాడు' దగ్గర మీ దుర్బోధలు, దొంగసాక్ష్యాలు చెల్లవు. సత్యమేంటో తిరిగి ప్రశ్నించలేని విధంగా 'క్రైస్తవనాడు' ఇప్పటికెన్నిసార్లో వివరించింది.. నిరూపించింది. నిరూపిస్తూనే ఉంటుంది. అందుకు 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తూ 'క్రైస్తవనాడు' కుటుంబం గురించి మా అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకుంటున్నామని తెలియజేస్తున్నాం. మా కొరకును ప్రార్థించమని అందర్ని కోరుతున్నాం. – రాష్ట్రవ్యాప్త వాక్యాసక్తిపరులు.




స్త్రీలు గర్భంతో ఉన్నప్పుడు మతిమరుపు ఎక్కువగా ఉంటుంది. అదీ కడుపులో ఉన్నది అమ్మాయి అయితే అబ్బాయి ఉన్నప్పటి కంటే ఇంకాస్త ఎక్కువగా మరిచిపోతుంటారు.





❖ గ్రహణ సమయంలో మాత్రమే కనబడే సూర్యుడి కరోనా తొలిసారి టెలిస్కోప్‌కి చిక్కింది. సూర్యుడి ధ్రువాలు స్పష్టంగా కనబడే ఈ చిత్రాన్ని జపాన్‌కి చెందిన ఎక్స్‌రే టెలిస్కోప్ హినోడే పట్టుకుంది.

❖ ఇదేదో కొత్తగా ఉన్న చింపాంజీ అనుకోకండి. 32 లక్షల ఏళ్ల క్రితం భూమిపై జీవించిన మానవుని పూర్వీకుడు హొమినిడ్ ప్రతిరూపమే ఈ త్రీడి నమూనా. ఆఫ్రికాలో దొరికిన శిలాజ అవశేషాల ఆధారంగా హొమినిడ్ రూపాన్ని శాస్త్రవేత్తలు అవిష్కరించారు. దీన్ని లూసీ అన్న పేరుతో మ్యూజియంలో ప్రదర్శనకు ఉంచారు.



❖వర్జీనియా ఉల్ఫ్ అనే రచయిత్రికి మానసిక అనారోగ్యం ఉండేది. ఆ వ్యాధితో ఆత్మహత్య చేసుకుంది. ఉల్ఫ్‌కు సంబంధించిన ఒక ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.... ఆమె తన పుస్తకాలన్నీ నిలబడే రాసిందంట.

❖సాధారణ మహిళల చర్మం మూడు కిలోల బరువుంటుంది. పురుషుల చర్మమైతే ఐదుకిలోలు ఉంటుంది.

❖ ఎస్ఎంఎస్ వేగంగా టైప్ చేసే వాళ్లు చాలా చురుకుగా ఉంటారట. టెక్స్ట్ కంపోజింగ్ వేగాన్ని బట్టి మెదడు ఎంత వేగంగా పనిచేస్తుందనే విషయం అంచనా వేయవచ్చు అంటున్నారు పరిశోధకులు.



❖ ఆవుపాలు కంటే జింకపాలలో ఎక్కువ కొవ్వు పదార్థాలుంటాయి.



**❖ మనిషి చనిపోయినా తల వెంట్రుకలు, గోళ్లు పెరుగుదల ఆగిపోదు. అది నిరంతర ప్రక్రియ.**

# భూకంపాన్ని ముందే పసిగట్టే చీమలు

సాధారణంగా చీమలు పగలంతా ఆహారం కోసం వెతుకుతుంటాయి. రాత్రిపూట విశ్రాంతి తీసుకుంటాయి. కానీ భూకంపం వచ్చే ముందు చీమలు తమ పుట్టకు తిరిగి చేరకుండా బయటనే అటూఇటూ హడావిడిగా తిరుగుతుంటాయి. ఈ వింత అసాధారణ ప్రవర్తన భూకంపం సంభవించిన తరువాతి రోజు వరకూ కొనసాగుతుందని జర్మనీలోని డుయిస్‌బర్గ్‌సెన్ యూనివర్శిటీకి చెందిన గే బ్రికల్ బెర్బిరిచ్ అనే శాస్త్రజ్ఞురాలు ఈ అధ్యయనాన్ని ఐరోపా జియోసైన్సెస్ యూనియన్ వార్షిక సమావేశంలో వెల్లడించారు. అయితే చీమలు ఎలా ముందుగా భూకంపాన్ని పసిగట్ట గలవు? అని ప్రశ్నించుకుంటే వెలువడే వాయువుల్లో మార్పును గ్రహించడం లేదా భూ అయస్కాంత క్షేత్రంలో స్వల్ప మార్పులు తెలుసుకోవడం. రెడ్‌వుడ్ చీమలకు కెమోరెసెప్టర్స్ అనే ప్రత్యేక కణాలు ఉంటాయి.

అవి కార్బన్ డై ఆక్సైడ్ స్థాయిల్లోని మార్పులను తెలుసుకోగలుగుతాయి. అలాగే చీమలకు మేగ్నెటో రెసిప్టర్ కణాలు ఉంటాయి. అవి విద్యుత్ ఆయస్కాంత క్షేత్రస్థాయిలను తెలుసుకోగలుగు తాయని బెర్బిరిచ్ వివరించారు.



బెల్బిరిచ్ బృందం ఎక్కడభారీ భూకంపాలు తరచుగా జరుగుతుంటాయో అక్కడ కూడా తమ పరిశోధన కొనసాగించాలని ప్రయత్నిస్తున్నారు. భూకంపాల తీవ్రత ఫలితంగా జంతువులు పక్షుల్లో ఏవిధమైన ప్రవర్తన ఉంటుందో ప్రపంచం మొత్తం మీద విస్తృతంగా పరిశోధనలు జరిగాయి. కానీ ముందుగా కచ్చితంగా భూకంపాలను పసిగట్టగలిగే అధ్యయనాలు ఇప్పటివరకు వెలుగులోకి రాలేదు.

## లోకోక్తులు

❁ అనంతములైన రెండు కాలాల మధ్య తళుక్కున మెరిసే కాంతి కిరణమే జీవితం -కార్లయిల్

❁ ఉత్తమమైన విద్య అంటే సమాచారాన్ని అందించడం కాదు. పరిసరాలకు అను గుణంగా జీవించేలా చేయటం. -రవీంద్రనాథ్ ఠాగూర్

❁ ఈ ప్రపంచం మనిషి అవసరాలను తీర్చగలదు కాని కోర్కెలను ఎప్పటికి తీర్చలేదు -గాంధీజీ

## దేవున్ని లేక వాక్యాన్ని సులువుగా...!

● నరులను జన్మపాపి అని ఎవరంటారు?
❍ దేవుని జ్ఞానము లేనోళ్లు. (యోహాను 9:34)

● దుష్టులను పొగడేది ఎవరు?
❍ ధర్మశాస్త్రమును త్రోసివేయువారు (సామె 28:4)

● తండ్రికి అపకీర్తి తెచ్చేవారెవరు?
❍ తుంటరుల సహవాసం చేయువారు (సామె 28:7)

● ఎవరి ప్రార్ధన హేయము?
❍ ధర్మశాస్త్రము వినబడకుండ చెవిని తొలగించుకొనువారిది (సామె 28:9)

● మేలైనదానిని స్వతంత్రించుకొనేవారు?
❍ యథార్థవంతులు (సామె 28:10)

● జనులు దాగియుండేది ఎప్పుడు?
❍ దుష్టులు గొప్పవారైనప్పుడు (సామె 28:12)

● ఎవరు వర్ధిల్లరు?
❍ అతిక్రమమును దాచిపెట్టువారు (సామె 28:13)

రండి ! ప్రార్థించండి !! ఆశీర్వాదం పొందండి !!!

నీ దేవుడైన యెహోవా నీ మధ్య ఉన్నాడు, ఆయన శక్తిమంతుడు, ఆయన మిమ్మును రక్షించును. జెఫన్యా 3 :17

క్రైస్ట్ కేర్ & క్యూర్ మినిస్ట్రీస్ వారు నిర్వహించు

# క్రీస్తు రెండవ రాకడ మహోత్సవములు

12,13,14 & 15 మే 2013 ( ఆది, సోమ, మంగళ, బుధవారాలలో)

లంకావారి గ్రౌండ్స్, గాజువాక, విశాఖపట్నం.

ప్రతీరోజు సా।। 6 గంటలకు



రెవ. డా. జి. ఐజయా గారు Ph.D

(బిట్రగుంట)



క్వయర్: హనోక్ అండ్ టీమ్ మరియు మౌంట్ సియోన్ ఫెలోషిప్ మరియు స్థానిక సంఘస్థులు



బిషప్ ఎం. మోహనరావు గారు

(క్రైస్ట్ కేర్ & క్యూర్ మినిస్ట్రీస్, విశాఖపట్నం)

ప్రేమతో ఆహ్వానించువారు : మౌంట్ సియోన్ ఫెలోషిప్ మరియు స్థానిక సంఘములు

వివరములకు : 9248806181, 8933-227588

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు ఒక అద్భుతం

ఒక రోజు పేతురు, యోహాను పగలు మూడు గంటలప్పుడు మందిరానికి వెళు తున్నారు. అది ప్రార్థనా సమయం. కొందరు ఒక పుట్టు కుంటి వాణ్ణి ప్రతిరోజూ మోసుకుని వెళ్ళి ఒక ద్వారం ముందు దించేవాళ్ళు. దీన్నే సౌందర్య ద్వారం అనేవాళ్ళు. మందిరంలోకి ప్రవేశించే వాళ్ళనుండి ఆ కుంటివాడు భిక్షమెత్తుకుంటూ ఉండేవాడు. ఈ కుంటి వాడు, పేతురు యోహానులు ఆలయంలోకి ప్రవేశించబోతుండగా చూసి వాళ్ళను భిక్షమడిగాడు. పేతురు అతని వైపు తదేక దృష్టితో చూసాడు. యోహాను కూడా అలాగే చూసాడు. పేతురు ఆ కుంటివానితో, 'మా వైపు చూడు!' అని అన్నాడు. ఆ కుంటివాడు వాళ్ళేదైనా యిస్తారని వాళ్ళ వైపు చూసాడు. అప్పుడు పేతురు, నా దగ్గర వెండి, బంగారాలు లేవు కాని నా దగ్గరున్న దాన్ని నీకిస్తాను. 'యేసుక్రీస్తు పేరిట నడువు' అని అంటూ, అతని కుడి చేయి పట్టుకుని లేపాడు. వెంటనే ఆ కుంటివాని చీల మండలకు, పాదాలకు బలం వచ్చింది. అతడు గంతేసి నిలబడి నడవటం మొదలు పెట్టాడు. తదుపరి అతడు నడుస్తూ గంతులేస్తూ దేవుణ్ణి స్తుతిస్తూ వాళ్ళతో సహా మందిరంలోకి ప్రవేశించాడు. మందిరంలో ఉన్న వాళ్ళంతా అతడు నడవటం, దేవుణ్ణి స్తుతించటం చూసారు. భిక్షమెత్తుకోవటానికి మందిరంలోని సౌందర్య ద్వారం ముందు కూర్చునే వాడు అతడేనని గుర్తించారు. జరిగింది చూసి వాళ్ళు భయపడి దిగ్భ్రాంతి చెందారు.

ఇది యేసు ప్రభువు చేసిన అద్భుతం కాదు. ఆయన పేరుతో ఆయన శిష్యుడు చేసినది. మందిర ద్వారానికి బయట కూర్చుని అడుక్కునే కుంటివాడు నడుస్తుంటే చూపరులు దిగ్భ్రాంతి చెందారట. ఈ విషయం మనలను మాత్రం ఆశ్చర్యచకితులను చేయటం లేదా? యేసు దేవుడని నమ్మేవారికి ఆయన అద్భుతాలు చేశాడంటే అందులో ఆశ్చర్యపడవలసిన పని లేదు. అయితే ఇది ఆయన్ని నమ్మిన మనుష్యులు చేసిన అద్భుతం. ఇలాంటి అద్భుతాలు, వారికి, యేసుక్రీస్తుకు ఉన్న సంబంధాలు, బైబిలులో ఒక భాగమైన క్రొత్త నిబంధనలోని అపోస్తులుల కార్యములు అనే విభాగంలో కనిపిస్తాయి. అది 385 పేజీలు కలిగిన గ్రంథం. మాకు వ్రాస్తే ఉచితంగా పంపిస్తాం.

**నిరీక్షణ**

ఇదీ అడ్రసు
పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,
విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!



## దళిత క్రైస్తవులారా..! మీ పయనమెటు?!

బ్రదర్ ప్రభాకర్ విశ్లేషణాత్మక సంచలన రచన
'క్రైస్తవనాడు' పాఠకులకు ప్రత్యేకం! రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో...
చదవండి.. బైబిల్‌తో సరిపోల్చండి... అనేకులతో పంచుకోండి.

**టిప్స్ :** ❒ పులుసు కూరల్లో ఉప్పు ఎక్కువైతే ఉడికించిన బంగాళదుంపను ముద్దగా చేసి కొద్దిగా వేస్తే సరిపోతుంది.

❒ కుక్కర్ లోపల మరకలు పట్టకుండా ఉండాలంటే పిండేసిన నిమ్మకాయ తొక్కల్ని అడుగున పడేసి ఎప్పటిలాగే వండుకోండి.

*లోకోక్తి :* భూమ్మీద మనిషంత గొప్పవాడు లేడు. మనిషి మెదడంత గొప్ప అవయవం మరొకటి లేదు.

AMRUTHA VARSHINI

# అమృతవర్షిణి

మ్యూచువల్లి ఎయిడెడ్ కో - ఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

రిజిష్టర్డ్ నెం. AMC/VSP/DCO 2012/3008
ఆఫీస్ : డోర్ నెం. 47-9-34, ELR విజన్ ప్లాట్ నెం. 102, మొదటి అంతస్తు,
ద్వారకానగర్ 3వ లైను, విశాఖపట్నం - 530 016.
ఫోన్ : 0891-6002999

☛ మెంబర్లుగా చేర్చుకోబడును.
☛ డిపాజిట్లు స్వీకరించబడును.
☛ డిపాజిట్లపై నెలసరి ఆదాయం/
☛ పెన్షన్ పొందవచ్చును.
☛ డిపాజిట్లపై, భూములపై, బంగారు ఆభరణములపై రుణాలు ఇవ్వబడును.

| కాలం | వడ్డీ (%) |
|---|---|
| 12 నెలలు | 12 % |
| 24 నెలలు | 13 % |
| 36 నెలలు | 13.5 % |
| 48 నెలలు | 14 % |
| 60 నెలలు | 15 % |

★ ఏలయనగా ఈ లోకపు నటన గతించుచున్నది

Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, #16-461, J.B. Nagar, Sector -5, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.
Ph : 9490266640,9346960601. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20